



epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

WWW.VAARTHA.COM




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Mellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-09-2025, శనివారం




## నేడు పలు జిల్లాల్లో వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబర్20:** తెలంగాణలో వర్షాలు విరమించకుండా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో నేడు, రేపు తీవ్ర వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇప్పుడు మయన్మార్‌లోని యాంగోన్ తీరానికి దగ్గరగా ఉంది. వాతావరణ నిపుణులు పేర్కొన్నట్టుగా, ఈ అల్పపీడనం తూర్పు నుంచి క్రమంగా ఉత్తరం వైపుకు కదులుతున్నందున దానిప్రభావం రెండుతెలుగురాష్ట్రాలపై ప్రధానంగా కనిపించనుంది. నేడు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగద్వాల, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని అధికారులు వెల్లడించారు. తెలంగాణలో తేలికపాటి నుంచిమోస్తరు వర్షాలు సాయంత్రం 4 గంటల తర్వాత వాతావరణంలో మార్పులు వచ్చి. విస్తారంగా మేఘాలు ఏర్పడి వర్షాలు కురుస్తాయన్నారు. హైదరాబాద్ సహా పశ్చిమ, మధ్య తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని. రాత్రి 9 గంటల తర్వాత తెలంగాణ అంతటా వర్షాలు మరింత పెరిగి అర్ధరాత్రి 1 గంట వరకు కొనసాగుతాయన్నారు. అప్పుడు ప్రారంభమైన వాన తెల్లవారు జామున 3 గంటల వరకూ కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.



# అమెరికాలో ఇక విదేశీ ఉద్యోగాలు లేవు: హోవార్డ్

### . హెచ్ 1బీ వీసా దరఖాస్తు ఫీజు లక్ష డాలర్ల(రూ.88లక్షలు) .హెచ్ 1బీ వీసా దరఖాస్తులలో 70శాతానికి పైగానే భారతీయులే ఉండడం గమనార్హం .అమెరికన్ ఉద్యోగుల పరిరక్షణ కోసమే ఇదంతా..

**వాషింగ్టన్, సెప్టెంబర్20:** అమెరికాలో విదేశీ ఉద్యోగుల శకం ముగిసిందని ఆదేశ వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ అన్నారు. హెచ్ 1బీ వీసాల, రుసుమును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా పెంచడంపై హోవార్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేసే అమెరికన్ల నుంచి విదేశీ వ్యక్తులు ఉద్యోగాలు లాక్కునే పద్ధతికి కొత్త వీసా నిబంధనలు ముగింపు పలుకుతాయని, వ్యాఖ్యానించారు. దీంతో అమెరికాకు గణనీయమైన ప్రయోజనం లభిస్తుందని వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ అన్నారు. డెమొక్రాట్లపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన హోవార్డ్ డెమొక్రాట్ల విధానాలతోనే అక్రమ వలసదారులతో అమెరికా నిండిపోయిందని ఆయనఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఓపెన్‌బోర్డర్ డెమొక్రాట్లు కష్టపడి పనిచేసే అమెరికన్ల ఖర్చుతో దేశాన్ని అక్రమ వలసదారులతో నింపారు. ట్రంప్ పరిపాలన యంత్రాంగం ఆ వినాశకరమైన ఎజెండాను పూర్తిగా తిరగరాస్తోంది అని హోవార్డ్ వ్యాఖ్యానించారు. అంతేకాక కష్టపడి పనిచేసే అమెరికన్ల నుంచి ఉద్యోగాలను లాక్కుంటున్న పద్ధతికి ముగింపు పలుకుతాం అని, ఆర్థికవ్యవస్థ సద్వినియోగం చేసుకుని ప్రతిఫలంగా ఏమీ అందించకుండా పనిచేసే కార్మికులను, తగ్గిస్తాం. ఉద్యోగాలు ఊడిపోయి, ఇండియాకు ఊసురోమంటూ అది దేశానికి గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుంది అని హోవార్డ్ పేర్కొన్నారు. ఏదిఏమైనా ట్రంప్ తన విధానాల వల్ల ఇప్పటికే అమెరికాలో చదువుకునేందుకు భారతీయులు విముఖతను వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ, దేశాల్లో చదువుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అనేకులు తమ ఉద్యోగాలు ఊడిపోయి, ఇండియాకు ఊసురోమంటూ తిరిగొస్తున్నారు. కొత్త ఉద్యోగాలు రాక, ఉన్న ఉపాధి పోవడంతో తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో జీవించడంకంటే సొంత ఊర్లలో బతకడమే మేలనే నిర్ణయానికి చాలామంది భారతీయులు అంటున్నారు. అమెరికన్ ఉద్యోగుల పరిరక్షణ కోసమే ఇదంతా. ట్రంప్ ప్రభుత్వం ఈ మార్పులు తీసుకురావడం వెనుక ముఖ్య ఉద్దేశం అమెరికన్ ఉద్యోగాలను పరిరక్షించడం. హెచ్ 1బీ వీసా ప్రోగ్రాము దుర్వినియోగం చేస్తూ తక్కువ వేతనాలకు విదేశీ ఉద్యోగులను నియమించుకుంటున్నారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ కొత్త ఫీజు వల్ల కంపెనీలు అమెరికన్లను నియమించుకోవడం వైపు మొగ్గ చూపుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ట్రంప్ నిర్ణయంవల్ల భారతీయ ఐటీ నిపుణులలో, విద్యార్థులలో, కంపెనీలలోతీవ్ర ఆందోళన కలుగుతున్నది.



## బంగారం-వెండి ధరల్లో భారీ మార్పులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్20:** శనివారం, 20 సెప్టెంబర్ 2025న బంగారం-వెండి ధరల్లో మరోసారి పెద్ద మార్పులు నమోదయ్యాయి. బంగారం ధరల్లో ఎగబాకుడు- పడిపోవు ధోరణి కనిపించగా, వెండి ధరలు మాత్రం వరుసగా పెరుగుతూ వచ్చాయి. బంగారం-వెండి ధరలు ప్రతి రోజు మారుతూనే ఉంటాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం మార్కెట్ ముగిసేసమయానికి 24 క్యారెట్ బంగారం ధర రూ.1,09,775 (ప్రతి10 గ్రాములు)కి తగ్గింది. అదే సమయంలో వెండి ధర రూ.1,28,000 (ప్రతి కిలో)కి పెరిగింది. శనివారం, ఆదివారం మార్కెట్లు మూసి ఉండటంతో ఈరేట్లు రెండు రోజులు వర్తిస్తాయి. బంగారం ధరలు (ప్రతి10 గ్రాములు):24క్యారెట్-1,09,775, 23క్యారెట్-1,09,335, 22 క్యారెట్-1,00,554, 18 క్యారెట్ - 82,331 14క్యారెట్-64,218, వెండిధర(ప్రతి కిలో):999 ప్యూరిటీ-1,28,000. బంగారం-వెండి ధరలపై ప్రభావం చూపే అంశాలు బంగారం, వెండి ధరల్లో మార్పులు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా గ్లోబల్ డిమాండ్, అంతర్జాతీయ కరెన్సీల విలువలు, వడ్డీ రేట్లు, భౌగోళిక ఉద్రిక్తతలు ధరలపై ప్రభావం చూపుతాయి.

## పోరాట విరమణపై అభయ్ ప్రకటన వ్యక్తిగతం



**విజయవాడ, సెప్టెంబర్20:** మావోయిస్టు పార్టీ సీనియర్ నాయకుడు అభయ్ అలియాస్ సోనూ, ఉరఫ్ వేణుగోపాల్ ఇటీవల సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నట్లు, ఆయుధాలను పక్కన పెట్టుతున్నట్లు చేసిన ప్రకటన ఆయన వ్యక్తిగతమని పార్టీ అధికార ప్రతినిధి జగన్ స్పష్టంచేశారు. అభయ్ ప్రకటనతో మావోయిస్టు పార్టీకిఎలాంటి సంబంధం లేదని ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలోతెలిపారు. ఆపరేషన్ కగార్ ఆరోపణలు శాంతి చర్చలు జరగాలని ఈ ఏడాది మార్చి నుండి కేంద్రానికి అనేకప్రతిపాదనలు చేసినట్లు జగన్‌వివరించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసిశాంతి యుతవాతావరణంలో చర్చలు జరగాలని పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. అనారోగ్య కారణాలతో కొందరు కమిటీసభ్యులు లొంగి పోతున్నప్పటికీ, అభయ్ చేసిన ప్రకటన ఏకపక్షమని, ఇది పార్టీకి నష్టాన్ని కలిగించేదిగా ఉందని ఆయన >>2

# మహిళ వ్యాపారాలకు వడ్డీలేని రుణాలు

### మహిళా సాధికారతకు పెద్దపీట మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్20:** కూకట్పల్లి దుర్గాబాయి మహిళా శిశువికాస, మహిళా ప్రాంగణంలో మహిళా ట్రైనింగ్ సెంటర్ను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రిసీతక్క శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థికస్వావలంబన అవసరమని, చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళలకు స్వేచ్ఛ, గౌరవం లభిస్తుందన్నారు. కుటుంబం అభివృద్ధి, పిల్లలకు మంచి విద్య అందించాలంటే మహిళలు ఆర్థికంగా బలపడాలి అన్నారు. కూకట్పల్లి మహిళా ప్రాంగణంలో ఉచితశిక్షణలో పాటురవాణా సౌకర్యం కల్పిస్తున్నామని మహిళలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలగ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ఆమె, టు వీలర్, త్రీవీలర్ ట్రైనింగ్ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పూర్తయ్యాక వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రితెలిపారు. మహిళా సంఘాలద్వారా సోలార్‌విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళాశక్తి క్యాంటీన్లు, ఆర్టీసీసేవల నిర్వహణవంటి అవకాశాలను కల్పిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్రెడ్డి లక్ష్యమని మంత్రిసీతక్క అన్నారు. ఎమ్మెల్యేఆరికెపూడి గాంధీమాట్లాడుతూ, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. శేర్లింగంపల్లి నియోజక వర్గంలో ఉన్న ఐటి కంపెనీల సిఎస్ఆర్ నిధులను మహిళా శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని, ఆదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని కూకట్పల్లి మహిళా ప్రాంగణానికి అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి, మహిళా సంక్షేమశాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ఎండి చంద్రకాంత్‌రెడ్డి, అల్విన్ కార్పొరేటర్ వెంకటేష్ తదితరు పాల్గొన్నారు.

# పత్తికి కనీస మద్దతు ధరవిక్రయాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్20:** తెలంగాణలో అక్టోబర్ నుంచే పత్తి సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చూడాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ, అవసరమున్న చోట కొత్తగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులను యాప్‌ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలని, రవాణాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, నిఘాప్రస్తుతం మార్కెట్ ధరలు ఎంఎస్‌పీ కంటే క్వింటాల్‌కు రూ.1,099 తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సమర్థవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు.



రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 122 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, అదనంగా సిరిసిల్ల జిల్లా కొనరావుపేటలో కొత్త కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పత్తి అమ్మకాల నిమిత్తం ఏర్పాటు చేసిన కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తేమ శాతం, నాణ్యత, తూకంధరల విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా >>2

# ఉల్లి రైతులకు శుభవార్త



**విజయవాడ, సెప్టెంబర్20:** రాష్ట్రంలో ఉల్లిధరలు పతనం కావడంతో రైతులుఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతెలిపారు. శుక్రవారం సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద మీడియా తో మాట్లాడుతూ ఉల్లి పంట పండించిన రైతులకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ.100 కోట్లు అదనపు భారం పడనుందని అన్నారు. కర్నూలు ఖరీఫ్ సీజన్ లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేసారని, 24, 218 మంది రైతులు లబ్ధిపొందుతున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ చర్యకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు. పంటకు ధర పలికినప్పుడే ఉల్లిని విక్రయించాలని రైతులకు మంత్రి సూచించారు. ఆర్థిక సాయం రైతులకి తక్షణ ఉపశమనం మార్కెట్లో సమయానుసారం ధరలు లభించే వరకు రైతులు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆర్థిక సాయం రైతులకి తక్షణ ఉపశమనం లభిస్తుందన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని, 2018లో >>2

# రూ.15 వేల వాహన మిత్ర కుగ్రీన్ సిగ్నల్

**విజయవాడ, సెప్టెంబర్20:** నాలా ఫీజు రద్దు చట్ట సవరణకు ఆమోదం, వాహనమిత్ర కింద రూ.15 వేల సాయానికి కీలక నిర్ణంతో పాటు అసెంబ్లీలో ప్రవేశపెట్టే 13బిల్లులకు ఏపీమంత్రి మండలి సమావేశంఆమోదముద్రవేసింది. భారీ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు, ఏపీ జీఎస్టీ బిల్లు 2025 సవరణలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం అసెంబ్లీలోని ఆయన ఛాంబర్లో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ భేటీలో ప్రజలకు లబ్ధి చేకూర్చే పలు ముఖ్యమైన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వీటిలో ప్రధానంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చేటప్పుడు విధించే నాలా (వ్యవసాయేతర భూముల మదింపు) ఫీజును రద్దు చేసేందుకు ఉద్దేశించిన చట్ట సవరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సమా వేశంలో తీసుకున్న ఇతర నిర్ణయాలను రాష్ట్ర హోంమంత్రి అనిత మీడియాకు వెల్లడించారు. వేగవంతమైన అమలుకోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ వాహనమిత్ర పథకంకింద ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసిందని ఆమె తెలిపారు. దీంతో పాటు రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి కూడా కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అసెంబ్లీ సమా వేశాల్లో ప్రవేశపెట్టేందుకు వీలుగా మొత్తం 13 బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని హోంమంత్రి వివరించారు. వీటిలో ఏపీ జీఎస్టీ బిల్లు 2025 కు సంబంధించిన సవరణలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వివిధ బిల్లులకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్



ఇక వివిధ బిల్లులకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ, తాడిగడప మున్సిపాలిటీగా మార్చే డ్రాఫ్ట్ బిల్లుకు పలు సవరణలు చేస్తూ కేబినెట్లో ఆమోదం ముద్రపడింది. రాజధాని అమరావతి ప్రాంతంలో పెద్ద ప్రాజెక్టుల అమలుకు ప్రత్యేక వాహక నౌకలను ఏర్పాటు చేస్తూ మంత్రిమండలిలో నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 31లోగా అర్బన్ లోకల్ బాడీలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఏపీ సీఆర్డీఏ, రాజధాని ఏరియా మినహాయించి అనధరైజ్ నిర్మించిన భవనాలకు పినలైజేషన్ విధించే ప్రతిపాదనపై కేబినెట్ ఆమోదం తెలిపింది. నాలా ఫీజు రద్దుకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్లో ని వివిధ చట్టాలను సవరిస్తూ మంత్రిమండలిలో నిర్ణయం తీసుకున్నారు. ఓటర్ల జాబితా తయారీకి మరో మూడు తేదీలను రాజధాని అమరావతి ప్రాంతంలో పెద్ద ప్రాజెక్టుల అమలుకు ప్రత్యేక వాహక నౌకలను ఏర్పాటు చేస్తూ మంత్రిమండలిలో నిర్ణయం తీసుకున్నారు. >>2

# వీసా లో మరింత కఠిన నియమాలు

**వాషింగ్టన్, సెప్టెంబర్20:** ఏ ముహూర్తాన అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారో. ప్రపంచదేశాలకు చుక్కల్ని చూపిస్తున్నారు. విపరీతమైన సుంకాలను పెంచి, ప్రపంచ ట్రేడ్ వారికి ద్వారాలు తెరిచారు. ఇక, అక్రమవలసదారులపై ఉక్కుపాదాన్ని మోపారు. బలవంతంగా వారిని వారివారి దేశాలకు పంపించారు. వీసాల్లో కఠిన నిబంధనల్ని పెట్టి, విదేశీయుల రాకను అడ్డుకుంటున్నారు. తాజాగా అమెరికా ఉద్యోగం చేయాలంటే, రూ.88లక్షలు చెల్లించాల్సిందే. సెప్టెంబరు 21 నుంచి అమెరికాలో పనిచేయడానికి అవసరమైన హెచ్1బి వీసాకి లక్ష డాలర్ల (రూ.88లక్షలు) రుసుము చెల్లించాల్సి ఉంటుందని కొత్త ఆదేశంపై ట్రంప్ సంతకం చేశారు. ఈ చర్య ముఖ్యంగా భారతీయులు, చైనీయులు ఎక్కువగా ఆధారపడే టెక్‌రంగానికి గట్టి దెబ్బ తగలబోతోందని నిపుణులు చెబుతున్నారు. నైపుణ్యం గల ఉద్యోగులే కావాలి దీనిపై ట్రంప్ మాట్లాడుతూ మాకు మంచి నైపుణ్యం కలిగిన ఉద్యోగులు కావాలని, అలాగని అమెరికన్ కార్మికులను భర్తీ చేసేవిధంగా విదేశీయులు రావడానికి మేం అంగీకరించమని చెప్పారు. ఆయన దృష్టిలో హెచ్1బి, వీసా వ్యవస్థను అనేక కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయి. అందుకే రుసుమును ఇంతభారీగా పెంచినట్లు వైట్ హౌస్ అధికారులు వెల్లడించారు. అయితే ఇది ఇప్పటికే అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారికి వర్తించదని తెలుస్తోంది. కొత్తగా హెచ్1బి వీసా అప్లై చేసేవాళ్లకు మాత్రమేనని తెలుస్తోంది. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. హెచ్1బివీసా అనేది మూడేళ్లవ్యాలిడితో వస్తుంది కాబట్టి ట్రంప్ ఆదేశాలప్రకారం, చూసుకున్నట్లయితే మూడేళ్ల కొకసారిరుసుము చెల్లించాల్సి ఉంటుంది. హెచ్1బి అంటే ఏమిటి? హెచ్1బిఅనేది అమెరికా తాత్కాలిక వర్క్ వీసా. 1990లో దీనిని ప్రారంభించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం వంటి రంగాల్లో అత్యుత్తమ నైపుణ్యం కలిగిన >>2



## పత్తికి కనీస మద్దతు ధరవిక్రయాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు

>>ఉండేందుకు స్థానిక మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ మిల్లులలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రోజువారీ క్రయవిక్రయాలను పర్యవేక్షించాలన్నారు.

## ఉల్లి రైతులకు శుభవార్త

>> మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించామని తెలిపారు.జగన్ హయాంలో 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే,నామ మాత్రంగా క్వింటాకి రూ.770లు మద్దతు ధర ప్రకటించి,ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా,కేవలం 250 మంది రైతుల దగ్గర 75 లక్షలు ఇచ్చి ఉల్లిని కొని రైతులని నిండా ముంచారని మండిపడ్డారు.రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ ధ్యేయమని రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధి తమ ప్రభుత్వానికి ప్రాధాన్యతమని ఆయన అన్నారు. రైతుల శ్రమకు గౌరవం కల్పించేందుకు, వారికి న్యాయమైన ధరలు కూటమి లభించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పించే విధంగా పంటలకు కొనుగోలు ధరలు తగ్గితే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలబడుతుందన్నారు.కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి,వారిని ఆర్థికంగా బలఎ రిచే విధంగా పలు సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తోందని అన్నారు.కేవలం మాటలకే పరిమితమైపోయిన గత ప్రభుత్వం మాదిరి కాకుండా,మా ప్రభుత్వం రైతులకు సాక్షాత్కారమైన లాభాలను అందజేస్తుందని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా మరింతబలమైన విధానాలతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## రూ.15 వేల వాహన మిత్ర కుగ్రీన్ సిగ్నల్

>> మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955, ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965 లకు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ను అనుసరించి ఓటర్ల జాబితా తయారీకి మరో మూడు తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలియజేశారు.రాజధాని అమరావతి పరిధిలో గతంలో 343 ఎకరాలకు సంబంధించి ఇచ్చిన భూ సేకరణ నోటిఫికేషన్ ను వెనక్కి తీసుకునేందుకు క్యాబినెట్లో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. లిఫ్ట్ పాలసీ కింద చిన్న సంస్థల ఏర్పాటుకు భూములు కేటాయింపుకు సంబంధించి మంత్రిమండలిలో చర్చించి ఆమోదం తెలిపారు.ప్రతిపాదనలకు కేబినెట్లో పంచాయతీరాజ్ శాఖలో పలు భూములను అగ్రికల్చర్ నుంచి నాన్ అగ్రికల్చర్కు కన్వర్షన్కు సంబంధించి చేసిన ప్రతిపాదనలకు కేబినెట్లో ఆమోదముద్ర పడింది.ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ బిల్ 2025లో పలు సవరణలు చేస్తూ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో పాటు ఈ అసెంబ్లీ సమా వేశాల్లో సభముందుకు తీసుకువచ్చే పలు బిల్లు లకు మంత్రిమండలిలో ఆమోదముద్ర పడింది.

## పోరాట విరమణపై అభయ్ ప్రకటన వ్యక్తిగతం

>> విమర్శించారు.జగన్ ప్రకారం,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు కుట్రలు పన్నుతూ, సాయుధ బలగాల ద్వారా ఆపరేషన్ కగార్ను అమలు చేస్తోందని ఆరోపించారు. ఈ కూంబింగ్లో పదుల సంఖ్యలో మావోయిస్టు నాయకులు, కింది స్థాయి సిబ్బంది మరణించారని పేర్కొన్నారు. 2025 మార్చిలో ప్రజాస్వామిక మేధావులు పీస్ డైలాగ్ కమిటీగా ఏర్పడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినప్పటికీ, కేంద్రం వాటిని తిరస్కరించి మరింత దాడులు జరిపిందని ఆయన విమర్శించారు.ఈ నేపథ్యంలో అభయ్ పార్టీ అనుమతి లేకుండా చేసిన ప్రకటన సరైనది కాదని, ఇలాంటి చర్యలు మావోయిస్టు పార్టీలో గందరగోళం సృష్టిస్తాయని జగన్ అన్నారు. పార్టీ తరఫున కాకుండా వ్యక్తిగత అభిప్రాయాలను బయటపెట్టడం తప్పు అని, అభయ్ తన అభిప్రాయాలను పార్టీలో చెప్పివుంటే పరిష్కారం దొరికేదని తెలిపారు.

## రాజకీయాల్లో తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత



**హైదరాబాద్,సెప్టెంబర్20:** కవిత సంచలన వ్యాఖ్యలు,రాజకీయ స్పష్టత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయాల్లో ఎవరూ ప్రత్యేకస్థానం ఇవ్వరని,తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందే అని పేర్కొన్నారు.కొత్తపార్టీ ఏర్పాటు పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, కాంగ్రెస్ లో చేరే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ పెద్దలు ఎవరూ సంప్రదించలేదనికూడా చెప్పారు.హరీష్రావు తో వివాదాలపై :కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు, హరీష్ రావుపై ఆమెకు కోపం లేదని చెప్పారు.నీటిపారుదల శాఖ ఫైల్స్ నేరుగా ముఖ్యమంత్రి వద్దకి వెళ్తున్నాయని 2016లోనే కేటీఆర్ కు సూచించారని గుర్తు చేశారు.భారత రాష్ట్ర సమితి పార్టీ, హరీష్ రావు,సంతోష్ సోషల్ మీడియాలో తనపై చేస్తున్న దాడిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం తనకు ఉద్దేశ్యం అనితెలిపారు.ఆల్మట్టి ప్రాజెక్ట్ పై:కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఆనకట్ట పెంపుపై సరైన చర్యలు తీసుకోలేదని, సుప్రీంకోర్టు స్టే ఉన్నా కూడా ప్రభుత్వ స్పందన లేమని విమర్శించారు. కృష్ణా నదిలో నీటి సమస్యలు ఏర్పడకుండా సుప్రీంకోర్టుకు వెంటనే దరఖాస్తు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం తీది రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతే, జాగృతి తరఫున నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు.

## ప్రాణాంతక స్విమ్‌కు ముందు లైఫ్ జాకెట్ తీసేశారు



జూబీన్ గార్గ్ చివరి క్షణాలు గాయకుడు ప్రాణాంతక స్విమ్‌కు ముందే లైఫ్ జాకెట్ తీయాడు, హెచ్చరికలను మించిపోయాడు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా సర్మా శుక్రవారం ప్రకటించారు, ప్రసిద్ధ గాయకుడు జూబీన్ గార్గ్ సింగపూర్‌లో స్విమ్ చేస్తున్న లైఫ్ జాకెట్ లేకుండా ఉండగా మృతి చెందారని.గార్గ్ కు సురక్షా పరికరం ధరించాలని సూచించారని కూడా ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం,సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పాక్ అంబుల్ గార్గ్ కు లైఫ్ జాకెట్ ధరాలని సూచించినట్లు సమాచారం అందించారు,రిపోర్ట్ చేసినట్టు.శనివారం మృతదేహంపై అటోప్సీ జరగనుంది,మరియు సాయంత్రం వరకు ఆయన శరీరం అస్సాం కి తీసుకురాగలమని ఆశిస్తున్నాం,అని సర్మా తెలిపారు.యాచ్ సిబ్బంది మరియు గార్గ్ లైఫ్ జాకెట్ ధరాలని విన్నప్పటికీ, గాయకుడు మొదట లైఫ్ జాకెట్ ధరించాడు, కానీ కొన్ని సెకన్ల తరువాత అని చెప్పి,స్విమ్ చేయడానికి కష్టమని ఆ జాకెట్ తీసేసాడు,పేర్కొంది.ప్రయత్నం అయినా విఫలమైంది.అస్సాం సీఎం తెలిపారు, గార్గ్ శరీరం తేలుతూ ఉన్నదని కనిపించిన వెంటనే ప్రారంభించి,సింగపూర్ జనరల్ హాస్పిటల్‌కు తరలించగా, అక్కడ ఆయన మృతిపట్ల ప్రకటించబడ్డారు.గాయకుడి వెంటఉన్నవారిని సింగపూర్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.జూబీన్ గార్గ్ నివాసం,ఖహిలిపారా ప్రాంతంలో సందర్శించిన సర్మా తెలిపారు,భారత హై కమిషనర్ సింగపూర్ గార్గ్ తో ఉన్న వారిని తెలియజేసారు.ఈ జాబితాలో 11 మంది ఉన్నాయి యాచ్ బుక్ చేసిన, సింగపూర్‌లో నివసిస్తున్న అస్సామీ కమ్యూనిటీకి చెందిన అభిమన్యు తాలూక్దార్, గార్గ్ టీమ్‌లోని 4 సభ్యులు,మరియు 2 క్రూ సభ్యులు.గార్గ్ తో ఉన్న వారంతా భారతీయులై ఉన్నందున, వారి గురించి వివరాలు తెలుసుకోవడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖను సంప్రదిస్తాము,అని సర్మా పేర్కొన్నారు.ఆయన అదనంగా చెప్పారు,రాష్ట్ర ప్రజలు తమ ఐకాన్ చివరి క్షణాల్లో ఏమి జరిగింది అనే విషయం తెలుసుకోవడానికి హక్కు కలిగి ఉన్నారు.చివరి విధులు మరియు ప్రజా నివాళి ప్లాన్స్ సర్మా వెల్లడించారు,జూబీన్ గార్గ్ మృతదేహాన్ని సారుసజై స్టేడియంలో ప్రజలు చివరి సానుభూతి తెలియజేయడానికి ఉంచబడుతుందని.శరీర రాకతో మిగతా ఏర్పాట్లు చేయబడతాయి,అని చెప్పారు. గాయకుడి కుటుంబం,గార్గ్ అస్సాం ప్రజలకు చెందిన వ్యక్తి అని అంగీకరించి, తుది విధులు నిర్ణయిస్తారని పేర్కొన్నారు.ప్రజలతో కూడా సలహా చేసుకుంటాను, ఎందుకంటే వారి అవగాహన లేకుండా నేను ఏ నిర్ణయం తీసుకునే హక్కు లేదు,అని సీఎమ్ చెప్పారు.శుక్రవారం,సర్మా ఆయన భార్య రినికీ భుయాన్ సర్మా తో కలిసి గాయకుడి ఇంటికి వెళ్లి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## నెల్లూరు వరదల్లో కొట్టుకుపోయిన చిన్నారి




**నెల్లూరు,సెప్టెంబర్20:** వద్దంటే వర్షాలు,పొమ్మన్నా పోని వరదలు.వెరసీ పరేషాన్అవుతున్నారు జనాలు.ఆగస్టు నెలనుంచి ఇప్పటివరకు ఇంచుమించు ప్రతిరోజూ వర్షాలే కురుస్తున్నాయి.పగలేమో ఎండలు కాస్తున్నాయి, సాయంత్రం కాగానే విపరీతమైన వర్షాలు దంచికొడుతున్నాయి.తాజాగా అన్నమయ్య జిల్లాలో నిన్న కురిసిన భారీ వర్షాలకుజిల్లా అతలాకుతలం చేశాయి. శుక్రావారం రాత్రి కురిసిన కుంభవృష్టితో రాయబోటిలో విషాదం నెలకొంది.పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు వరద పోటెత్తింది.ఈ వర్షపునీటిలో నలుగురు కొట్టుకుపోయారు.వీరిలో ముగ్గురు మృతిచెందగా ఒక చిన్నారి ఆచూకీ లభించలేదు. భారీ వర్షం కారణంగా రాయచోటిలోని మురుగుకాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఎస్ఎన్ కాలనీ అంగన్వాడీ వెనుక డ్రైనేజి కాలువలో ఓ మహిళ, బాలిక పడి కొట్టుకుపోయారు. ఎస్ఎన్ కాలనీ వెనుకభాగాన ఉన్న కాలువలో ఒకవృద్ధురాలి(60),ఆమె కుటుంబానికి చెందిన చిన్నారి (5) నీళ్లల్లో పడిపోయారు.వారు కొట్టుకు పోతుండడాన్ని గమనిస్తించిన స్థానిక యువకుడు గంగయ్య కూడా వారితో పాటే కొట్టుకుపోయాడు. వవెంటనే అప్రమత్తమైన స్థానికులు గాలించి అక్కడికి సమీపంలోని గవర్నర్ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న కల్వర్టు నుంచి ఆ ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు. మరోవైపు కె. రామాపురం సమీపంలో ఉన్న 4 కుళాయిల వద్ద నీటి ప్రవాహంలో యామిని (7) అనే బాలిక కొట్టుకు పోయింది. ఆమె ఆచూకీ లభించలేదు.పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు గడచిన 24గంటలుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో అన్నమయ్యజిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలన్ని జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు కూడా నిలిచిపోయాయి. మరోవైపు ఎడతెరపి లేకుండాకురుస్తున్న వర్షాల నేపథ్యంలో రాయచోటిలో స్కూలు విద్యార్థులతో వెళ్తున్న ఆటో వరద ప్రవాహంలో చిక్కుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిదేళ్ల బాలిక వర్షపు నీటిలో కొట్టుకుపోయింది. స్థానికులు అప్రమత్తమై వారికి కాపాడారు.అయితే ఎనిమిదేళ్ల బాలిక వర్షపు నీటిలో పడి కొట్టుకుపోయింది. బాలిక మృతదేహం ఇప్పటికీ లభ్యం కాలేదు.రెస్క్యూ సిబ్బందికి బాలిక ఆచూకీ కోసం గాలిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.నిత్యం వర్షంతో ప్రజాజీవనం అస్తవ్యస్థం గత రెండు నెలలుగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో విపరీత వర్షాలు కురుస్తున్నాయి.కుంభవృష్టితో నదులు,వాగులు వరదనీటితో మునిగిపోయాయి.దీంతో కాలనీలో వరదనీటితో ముంచెత్తుతున్నాయి.ఇండ్ల లోకి నీరురావడంతో కాలనీ ప్రజలుతీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు.వీటికి తోడు అంటువ్యాధులు ప్రబలి పలువురు అనారోగ్యాలకు గురవుతున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు.వద్దంటే వర్షాలతో తమ ఇళ్లలోకి నీరు చేరడంతో సరులతో పాటు, గృహవస్తువులు సైతం పాడైపోయినట్లు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఆదుకోవాలని రైతులు, పేదలుకోరుతున్నారు.

## రోడ్ల మీద గుంతల వల్ల చనిపోతే ఆనష్టం మున్సిపాలిటీ ఏ తీర్చాలి



**బొంబాయి,సెప్టెంబర్20:** రోడ్లపై ఏర్పడే గుంతలు,బంకర్లు,ఆపద్నితుల కారణంగా ప్రయాణికులు,వాహనదారులు ఎదుర్కొనే ఇబ్బందులు ఎన్నో. సాధారణంగా మనం వాటిని తాత్కాలిక సమస్యలుగా భావిస్తుంటాం.చిన్న గుంతలు ఉన్న రోడ్లపై గమనిస్తూ,జాగ్రత్తగా కదలడం అలవాటు చేసుకున్నాము.అయితే కొన్ని సందర్భాల్లో, రోడ్డు నాణ్యత, గుణాత్మకత లోపాలు,మార్గదర్శకతలేమి కారణంగా ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటాయి.రోడ్ల మీద ఉన్న గుంతల కారణంగా జరిగే ప్రమాదాలకు మున్సిపల్ కార్పొరేషన్లను బాధ్యుల్ని చేస్తూ.ప్రభుత్వం ఓ విధానాన్ని రూపొందించగలదా అంటూ బాంబే హైకోర్టు.. మహారాష్ట్ర సర్కార్ని ప్రశ్నించింది.రోడ్ల మీద ఏర్పడే గుంతల కారణంగా ప్రమాదాలు సంభవించి గాయపడటం, చనిపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటే.వాటికి సదరు మున్సిపాలిటీలు, అధికారులను బాధ్యులను చేయాలని బాంబే హైకోర్టు తెలిపింది.అలానే రోడ్ల మీద గుంతల వల్ల ఏర్పడే ప్రమదాల కారణంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించేందుకు ఓ విధానాన్ని రూపొందించడానికి మహారాష్ట్ర సర్కార్ సిద్ధంగా ఉందో లేదా అని ధర్మాసనం ప్రశ్నించింది.రోడ్ల దుస్థితికి కాంట్రాక్టర్లను కూడా బాధ్యులుగా దీనిపై ప్రభుత్వాన్ని సంప్రదించి ఆ సమాచారాన్ని తమకు తెలపాలని ప్రభుత్వం తరఫున న్యాయవాది ఓఎస్ చందూర్కర్ని.. జస్టిస్ రేవతీ మొహితే, జస్టిస్ సందేశ్ బీ పాటిల్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి ప్రమాదాలకు మున్సిపల్ కార్పొరేషన్లను బాధ్యుల్ని చేయాలన్న కోర్టు.. పరిహారం మొత్తాన్ని కూడా మున్సిపల్ అధికారుల జీతాల నుంచే రాబట్టాలని సూచించింది.అలానే ఈ ప్రమాదాలకు కారణమైన వారికి చిన్న జరిమానా సరిపోదని.వారికి కూడా నొప్పి తెలియాలంటే భారీ మొత్తంలో జరిమానా విధించాలని ధర్మాసనం అభిప్రాయపడింది. రోడ్లపై గుంతల వల్ల సంభవిస్తున్న మరణాలపై తాజాగా బాంబే హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. రోడ్ల దుస్థితికి కాంట్రాక్టర్లను కూడా బాధ్యులుగా చేయాలని బీఎంసీతో పాటుగా.ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ లోని అన్ని మున్సిపాలిటీలకు కూడా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.ఈక్రమంలో కాంట్రాక్టర్లకు రూ.1 లక్షరూ. 10 లక్షల వరకు జరిమానాలు విధించినట్లు న్యాయవాది తెలపగా.తాము విస్తృతమైన అంశంగా పరిగనిస్తున్నామన్నకోట్ల రూపాయల కాంట్రాక్టులు పొందుతున్న వారికి ఈ జరిమానాలు సరిపోవని ధర్మాసనం అభిప్రాయపడింది.వారికి పెద్ద మొత్తంలో జరిమానాలు విధించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది.ఈ సమస్యను తాము విస్తృతమైన అంశంగా పరిగనిస్తున్నామన్న హైకోర్టు.రోడ్డు మీద గుంతల కారణంగా ఎవరైనా చనిపోతే.లేదంటే గాయపడితే అందుకుబాధ్యులుఎవరని ప్రశ్నించింది.ఈ విషయంలో జవాబు దారీతనం ఉండాలని కోరు చేసింది.

## పేర్ని నానితో సహా పలువురిపై కేసు నమోదు



**విజయవాడ,సెప్టెంబర్20:** కృష్ణాజిల్లామచిలీపట్నంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ (వైకాపా) తలపెట్టిన చలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ర్యాలీకి పోలీసులు అనుమతినిరాకరించినా,పార్టీ శ్రేణులు ముందుకు సాగడంతో ఈ పరిస్థితి తలెత్తింది.ఈ ఘటనకు సంబంధించి మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పలువురు కీలక నేతలు,వందలాది మంది కార్యకర్తల పై పోలీసులు కేసునమోదు చేశారు. అనుమతి నిరాకరణ,ర్యాలీ నిర్వహణ మెడికల్ కాలేజీలో ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని, ర్యాలీ నిర్వహిస్తే విద్యార్థులతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని పోలీసుల ముందుగానే స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశంఉందని పేర్కొంటూర్యాలీకి అనుమతినిరాకరించారు.అయినప్పటికీ,పోలీసుల ఆదేశాలను పక్కన పెట్టి, మాజీ మంత్రి పేర్ని నాని నేతృత్వంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.ఎఫ్ఐఆర్ లో వివరాలు పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి ర్యాలీ నిర్వహించడమే కాకుండా,విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని అడ్డుకుని,వారి పట్ల దురుసుగా ప్రవర్తించారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నట్లు సమాచారం.ఈ కేసులో పేర్నినాని,పేర్నికిట్టు,సింహాద్రి రమేష్ బాబు,కైలె అనిల్ కుమార్,ఉప్పాల రాము,దేవాబత్తుల చక్రవర్తి, దేవినేని అవినాష్‌తో పాటు మొత్తం 400 మందిని నిందితులుగా చేర్చారు.ఈ ఘటనతో మచిలీపట్నంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

## కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం



**బెంగళూరు,సెప్టెంబర్20:**కర్ణాటక ప్రభుత్వం పట్టణాల్లో పనిచేస్తున్న లక్షలాది గృహ కార్మికుల భద్రత,సంక్షేమం కోసం కొత్త చట్టం తీసుకురాబోతోంది. ఇప్పటివరకు పనిమనిషులు,వంట మనుషులు,డ్రైవర్లు,నానీలు వంటి వారికి కనీస వేతనం, రక్షణ లేకుండా పనిచేయాల్సి వచ్చేది.ఈ లోటును భర్తీ చేస్తూ,గృహ కార్మికుల (సామాజిక భద్రత మరియు సంక్షేమం) బిల్లు" ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.రిజిస్ట్రేషన్ తప్పనిసరి ప్రతి గృహ కార్మికుడు,అతన్ని నియమించే యజమాని,అలాగే ఏజెన్సీలు లేదా యాప్ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు ప్రభుత్వం వద్ద రిజిస్టర్ కావాలి.నియామకం జరిగిన 30 రోజుల్లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి.కార్మికుడికి ప్రత్యేక ఇస్తారు.దీని ఆధారంగా కనీస వేతనం,వారపు సెలవులు, ప్రసూతి ప్రయోజనాలు,వైద్య సాయం వంటి హక్కులు లభిస్తాయి.ఇక నుంచి రాతపూర్వక ఒప్పందం లేకుండా ఎవరినీ పనిలో పెట్టుకోలేరు.సంక్షేమ నిధి యజమానులు లేదా ఏజెన్సీలు కార్మికుడి వేతనం నుంచి గరిష్టంగా 5 వరకు ప్రత్యేక నిధికి జమ చేయాలి.ఈ డబ్బుతో కర్ణాటక గృహ కార్మికుల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,సంక్షేమ పథకాలు అమలు చేస్తారు.కార్మికులకు లభించే ప్రయోజనాలు పనిలో గాయపడితే పరిహారం, వైద్య ఖర్చుల భరోసా పింఛను,పిల్లల విద్యకు ఆర్థిక సాయం అంత్యక్రియల ఖర్చులు కూడా నిధి నుంచి భరిస్తారు బలవంతపు శ్రమ, దోపిడీ, వివక్ష, దుర్వినియోగం నుంచి రక్షణ ప్రభుత్వం నిపుణుల అభిప్రాయం కర్ణాటక కార్మిక మంత్రి సంతోష్ లాడ్ మాట్లాడుతూ,పట్టణాల్లో గృహ కార్మికుల సంఖ్య పెరుగుతోంది.కానీ వీరికి కనీస రక్షణ లేదు. ఈ బిల్లుతో ఆ లోటు భర్తీ అవుతుంది" అన్నారు. అదనపు కార్మిక కమిషనర్ జి.మంజునాథ్ కూడా ఈ చట్టం అంతర్జాతీయ కార్మిక సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందని తెలిపారు. సామాజిక కార్యకర్త రూత్ మనోరమ మాట్లాడుతూ,ఇన్ని సంవత్సరాలపోరాటం తర్వాత ఈబిల్లు రావడం గమనార్హం.కానీరిజిస్ట్రేషన్, కాంట్రిబ్యూషన్ శాతం వంటి అంశాలపై ఇంకా చర్చ అవసరం పేర్కొన్నారు.

## వయనాడ్‌లో ప్రియాంక గాంధీ తులాభారంతో అరటి పండ్ల సమర్పణ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్20:**వయనాడ్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంక గాంధీ, అక్కడ తన విస్తృత పర్యటనను కొనసాగిస్తున్నారు. గత వారం రోజులుగా ఆమె నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను సందర్శిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతున్నారు.శ్రీ కున్నత్ మహావిష్ణు ఆలయంలో తులాభారం శుక్రవారం రోజున ప్రియాంక గాంధీ ముక్కం మనస్సెరీ ప్రాంతంలోని శ్రీ కున్నత్ మహావిష్ణు ఆలయాన్ని దర్శించుకున్నారు.ఆలయానికి వెళ్లిన ఆమె అరటిపండ్లతో తులాభారం వేయించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం,ఆలయ ప్రాంగణంలోకొత్తగా నిర్మించిన రథాన్ని పరిశీలించిన ఆమె, రథ నిర్మాణంలో పాల్గొన్న శిల్పుల నైపుణ్యాన్ని అభినందించారు.ప్రజల సమస్యలపై ప్రత్యక్ష అవగాహన సెప్టెంబర్ 12న ప్రారంభమైన పర్యటనలో భాగంగా, ప్రియాంక గాంధీ సామాజిక, మత, వర్గ ప్రాతినిధ్యాలు కలిగిన ప్రముఖులను వారి నివాసాలకే వెళ్లి కలుసుకుంటున్నారు.యువత, మహిళలతో ప్రత్యేకంగా సమావేశమవుతూ,విద్య,వైద్యం,వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలపై చర్చలు జరుపుతున్నారు. ప్రజల నుంచి ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకుంటూ,వాటికి పరిష్కార మార్గాలను ఆలోచిస్తున్నారు. కుటుంబ సమాగమం-సోనియా,రాహుల్ గాంధీ కూడా వయనాడ్‌లో ప్రియాంక గాంధీ పర్యటనకు మరింత ప్రాధాన్యతను కలిగిస్తూ, శుక్రవారం ఉదయం కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వయనాడ్ చేరుకున్నారు. కరిపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో వయనాడ్‌కి చేరుకున్న వారు, అక్కడి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఇది స్థానిక రాజకీయాల్లో కొత్త చైతన్యం సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానన్న హామీ తన పర్యటన ముగింపు దశలో ప్రియాంక గాంధీ ప్రజలకు హామీ ఇచ్చారు వయనాడ్‌లో తానుస్వయంగా తెలుసుకున్నసమస్యలనుపార్లమెంటు ప్రస్తావించి,పరిష్కారం తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు.త్వరలోనే పంచాయతీ,బ్లాక్ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్నట్లు కూడా చెప్పారు.




## రాజమండ్రితిరుపతి కొత్త విమానాలు ఎప్పుడంటే?

**విజయవాడ,సెప్టెంబర్19:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన నగరాలైన రాజమండ్రి మరియు తిరుపతి మధ్య కొత్త విమానయాన సర్వీసులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి.దసరా పండగ సమీపంలో ప్రయాణికులకు ఇది ఒక మంచి అవకాశంగా మారనుంది.ఈ కొత్త సర్వీసును ఏర్పాటు చేయడంలో ఎంపీ పురందేశ్వరి ప్రత్యేక ప్రయత్నం చేశారు అని విమానాశ్రయ అధికారులు తెలిపారు.సర్వీసులు అక్టోబర్ 1వ తేదీ నుండి ప్రారంభమవుతాయని ఏపీడీ ఎన్‌కే శ్రీకాంత్ వెల్లడించారు.నూతన విమాన సర్వీస్ వివరాలు ప్రత్యేకంగా,ప్రముఖ విమానయాన సంస్థ అలయన్స్ ఎయిర్ ఈ సర్వీసులను నడిపించనుంది. వారంలో మూడు రోజులుగా-మంగళవారం,గురువారం,శనివారం -విమానాలు ప్రయాణిస్తాయి.షెడ్యూల్‌ప్రకారం, ప్రతిరోజూ ఉదయం7:40 గంటలకు తిరుపతిలో విమానం బయలుదేరి 9:25గంటలకు రాజమండ్రికి చేరుతుంది.తిరిగి రాజమండ్రి నుంచి ఉదయం 9:50 గంటలకు బయలుదేరి 11:15 గంటలకు తిరుపతికి చేరుతుంది.ఈ కొత్త సర్వీసుతో రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.ఏపీలో విమాన కనెక్టివిటీ కొత్త కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.గత మూడు నెలల్లో పలు కొత్త విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి.ఇటీవల విశాఖపట్నం విజయవాడ,కర్నూలు విజయవాడ సర్వీసులు, అలాగే విజయవాడ,బెంగళూరు,విశాఖ భువనేశ్వర్,విశాఖపట్నం అబుదాబి మధ్య సర్వీసులు ప్రారంభమయ్యాయి.ఈ మార్పులతో రాష్ట్రంలోని ప్రధాన నగరాలు,ఇతర రాష్ట్రాలు మరియు విదేశాలకూ కనెక్టివిటీమెరుగ్గామారింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక: మాల నేతల సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబర్20:** తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఓ కీలక మలుపుగా మారుతోంది.ఈ ఉప ఎన్నికలో తమ పాత్రను స్పష్టంగా గుర్తించాలన్న దిశగా మాల సామాజికవర్గ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈసారి తాము తమ సామూహిక శక్తినిచూపిస్తారు"అనివారుప్రకటించారు.కేటీఆర్ తో భేటీ అనంతరం కీలక ప్రకటన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాల సంఘాల ప్రతినిధులు సమావేశమైన అనంతరం,మీడియాతోమాట్లాడారు.ఈ భేటీలో ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ,రిజర్వేషన్ల అమలు విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించకపోవడంపై వారు తీవ్రంగా విమర్శలు చేశారు.మీడియాతో మాట్లాడుతూ,మాల నేతలు తాము ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.ఎవరిని నిలబెట్టినా,మాకు ఏ మాత్రం భయం లేదు. మా ఐక్యతను కాంగ్రెస్ చూస్తుంది" అంటూ స్పష్టం చేశారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

# కొత్త జీఎస్టీ తో తగ్గనున్న ఆహార వస్తువుల ధరలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్20:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన కొత్త సవరణల ప్రకారం,12 శాతం శ్లాబ్‌లో ఉన్న వస్తువులలో 99శాతం వస్తువులు5 శాతానికి మారనున్నాయి. వీటిలోవెన్న,చీజ్,మిఠాయి,ఉప్పుస్నాక్స్ ,ఐస్‌క్రీం, సబ్బులు,టూత్‌పేస్టులు వంటివిఉన్నాయి.ఇప్పటికే గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్,హెచ్‌యూఎల్, పి జి,లోరియల్,ఐటీసీ వంటి కంపెనీలు తాము పంపిణీచేస్తున్న ఉత్పత్తులను స్వయంగా తక్కువ ధరలో ఇన్‌వాయిస్ చేయడం ప్రారంభించాయి. బ్రాండ్‌లు, రిటైలర్లు వినియోగదారులకు తక్షణ ప్రయోజనం అందించడానికి ముందుగానేనిల్వలను పంపిణీ చేయడం మొదలుపెట్టాయి.క్విక్ కామర్స్ ,రిటైల్ రంగాల్లో ప్రభావంక్విక్‌కామర్స్ రంగంలో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ డిస్కౌంట్‌లను ప్రారంభించి,జీఎస్టీ పొదుపును వినియోగ దారులకు ముందుగానే అందిస్తోంది. అమెజాన్ నౌ కూడా రోజువారీ అవసరాలపై క్యాష్‌బ్యాక్, ప్రత్యేక ఆఫర్లను ఇస్తూ వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది.ప్రభుత్వం పునరుద్ధరించిన ఎమ్‌ఆర్‌పిలను మార్చడానికి అవసరమైన ప్యాకేజింగ్ మెటీరియల్ వినియోగాన్ని డిసెంబర్31,2026 వరకు పొడిగించింది.ఇది రిటైల్ స్థాయిలో పారదర్శకతను పెంచుతుంది.గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ సీతాపతి ప్రకారం,ఈ జీఎస్టీ రేట్ల సరళీకరణ వల్ల అన్ని రంగాల్లో వినియోగం పెరిగి,అమ్మకాల పరిమాణం,విలువ రెండూ పెరుగుతాయి.కొత్తజీఎస్టీ శ్లాబులు,వాటి పరిధి కొత్తజీఎస్టీ రేట్లు 5 శాతం,18 శాతం,40 శాతంగా సరళీ కరించబడ్డాయి.రోజువారీ అవసరాలు,గృహోపకరణాలు5 శాతం శ్రేణిలోకి వస్తే, ఎక్కువ వినియోగ వస్తువులు 18 శాతంలో ఉంటాయి. లగ్జరీ ఉత్పత్తులు, ఎరేటెడ్ డ్రింక్స్, పొగాకువంటివి 40శాతం పన్నుకిందఉంటాయి. ఈ సంస్కరణలు వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచడంతో పాటు, మార్కెట్‌లో సమగ్రమైన అమ్మకాల ప్రేరణను సృష్టించడానికి దోహదపడుతాయి.




# 24 గంటల్లో అమెరికాకు వచ్చేయండి పలు కంపెనీలు డెడ్ లైన్

**వాషింగ్టన్,సెప్టెంబర్20:** అమెరికా వీసాసంక్షోభం-మైక్రోసాఫ్ట్, జేపీ మోర్గాన్ ఉద్యోగులకు అల్టిమేటం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా ఇమ్మిగ్రేషన్ నిర్ణయం టెక్ రంగాన్ని కలవరపెడుతోంది.ఇకపై బీ1,బీ4 వీసాలకు సంవత్సరానికి లక్షడాలర్ల ఫీజు విధించబడనుంది.దీని ప్రభావం ప్రధానంగా భారతీయులతో పాటు అమెరికాలో పనిచేస్తున్న ఇతర విదేశీనిపుణుల పై పడనుంది.ఈనేపథ్యంలో, మైక్రోసాఫ్ట్ ఇప్పటికే తన బీ1,బీ4 వీసా ఉద్యోగులకు గడువుతో కూడిన సూచనలు జారీ చేసింది. అంతర్గత ఇమెయిల్‌ప్రకారం,సెప్టెంబర్ 21లోపు అమెరికాకు తిరిగి చేరుకోవాలని కంపెనీ ఆదేశించింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్నవారు అక్కడే ఉండి పనిచేయాలని కూడా సూచించింది.ఇక జేపీ మోర్గాన్ కూడా తన వీసా ఉద్యోగులకు సమానమైన డెడ్‌లైన్ ఇచ్చింది.రాయిటర్స్ తెలిపిన సమాచారం ప్రకారం,కంపెనీ లీగల్ టీమ్ ఉద్యోగులకు మెయిల్ పంపి-సెప్టెంబర్ 21 ఉదయం 12:01నిగి లోపు తప్పనిసరిగా చేరుకోవాలని హెచ్చరించింది.అదనంగా,అంతర్జాతీయ ప్రయాణాలను తాత్కాలికంగా నివారించాలని సూచించింది.ప్రస్తుతంఅమెజాన్,ఆపిల్,గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలు వేలాది బీ1బీ వీసాలను కలిగి ఉన్నాయి.కేవలం 2025 ప్రథమార్థంలోనే అమెజాన్ తిజూళీ 12,000 వీసాలు, మైక్రోసాఫ్ట్, మెటా ఒక్కొక్కటి 5,000 కంటే ఎక్కువ వీసాలకు ఆమోదం పొందాయి. వీటిలో భారతీయులే 71వాటా కలిగి ఉండటం గమనార్హం.1990లో ప్రారంభమైన బీ1 వీసా ప్రోగ్రామ్ ప్రత్యేక నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికాలో తాత్కాలికంగా నియమించు కోవడానికే రూపుదిద్దుకుంది.సాధారణంగా ఇదిమూడు నుంచి ఆరు సంవత్సరాల పాటు చెల్లుబాటు అవుతుంది. కానీ తాజా ఫీజు పెంపు కారణంగా,భారతీయ ఉద్యోగులు పెద్ద ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్నారు. మైక్రోసాఫ్ట్, జేపీమోర్గాన్ తక్షణచర్యలు సూచించడంతో,భారతీయ టెక్‌నిపుణులు తమ భవిష్యత్తును భద్రపరచుకోవడానికి అత్యవసర నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితిఏర్పడింది.ఈ నిర్ణయానికి మద్దతుగా అమెరికాకామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికన్ ఐటీ ఉద్యోగాలు కేవలం అమెరికన్లకే ఇవ్వాలని,పనికిరాని వ్యక్తులను దేశంలోకి రానీయకూడదని,కేవలం అత్యుత్తమ ప్రతిభ కలిగినవారిని మాత్రమే అనుమతించాలని వ్యాఖ్యానించారు.

# ఆస్ట్రేలియా భారత్ మహిళల డెసైడర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్20:**ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ సరిగ్గా నిర్ణయం తీసుకొని, డెఢ్లీలో శనివారం జరిగిన మహిళల సిరీస్ డెసైడర్‌లో భారత్‌ను ఎదుర్కోవడానికి బ్యాటింగ్ ఎంచుకున్నారు.భారత్ ఈ మ్యాచ్‌లో పింక్ జర్సీలు ధరించి,బ్రెస్ట్ కాన్సర్ అవగాహనను పెంచుతున్నారు.మహిళల వరల్డ్ కప్ కేవలం కొన్ని రోజుల దూరంలో ఉన్నందున, ఆస్ట్రేలియా ముందు రెండు మ్యాచ్‌ల్లో బౌలింగ్ చేసి సబ్‌కంటినెంట్ పరిస్థితులకు అలవాటు చెందడానికి ప్రయత్నించింది.అయితే, హీలీ భారత్ ఆటగాళ్ల వేడిలో పరుగులు చేయనివ్వాలనుకున్నారు"అని తెలిపారు.రెండోలో భారత్‌కు ఓటమి చెందిన ఆస్ట్రేలియాలో రెండుమార్పులు చేసారు.మరిన్ని ఆటగాళ్లకు అవకాశాలుఇచ్చేందుకు,అనాబెల్ సదర్ లాండ్ స్థానంలో గ్రేస్ హారిస్,మరియు డార్సీ బ్రౌన్ స్థానంలో కిమ్‌గార్త్ జట్టులో చేరారు.రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు క్రికెట్‌లో అతిపెద్ద తేడాతో ఓటమి ఇచ్చిన తర్వాత,భారత్‌జట్టు మార్పులేకుండా ఆడనుంది.దీని అర్థం ఏమిటంటే,జెమిమా రోడ్రిగ్స్ సిరీస్ నుండి బయట ఉన్నప్పటికీ,దీప్తి శర్మ నంబర్ 5లో బ్యాటింగ్ కొనసాగిస్తారు మరియు భారత్‌కు ఆరు ఫ్రంట్‌లైన్ బౌలింగ్ ఎంపికలు లభిస్తాయి.భారత్ ఇప్పటివరకు ఆస్ట్రేలియాతో ఏ బైలేటరల్ సిరీస్‌గెలవలేదని,న్యూచండీగఢ్‌లో 102పరుగుల విజయంతో కేవలం రెండోసారి వారు ప్రస్తుత వరల్డ్ చాంపియన్లను సిరీస్ ఉన్నప్పుడు మాత్రమే ఓడించారు.

# ప్రీమియర్ షో, టికెట్ ధర ఎంతో తెలుసా ?

**టాలీవుడ్,సెప్టెంబర్20:**పవన్ కళ్యాణ్ స్టార్ మూవీ థే కాల్ హిమ్ వీబ్ఠి కోసం తెలంగాణలో టికెట్ ధరలు పెంపు; స్పెషల్ షో టికెట్ 800 సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్, ఎంరాన్ హాష్మి నటించిన మూవీ సెప్టెంబర్ 25న థియేటర్లలో విడుదల అవుతుంది, అయితే తెలంగాణలో ప్రత్యేక ప్రీమియర్ షో సెప్టెంబర్ 24ననే జరుగుతుంది.సినిమాకు భారీ హైప్ మధ్య, తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఒక ఉత్తర్వు జారీ చేసి, సినిమాలో ప్రత్యేక షో కోసం అనుమతించడం పాటు, విడుదలైన మొదటి 10 రోజుల్లో టికెట్ ధరలను పెంచే అవకాశాన్ని కూడా ఇచ్చింది.(అలాగే చదవండి:ఆంధ్రప్రదేశ్‌లో బెనిఫిట్ షో కోసం టికెట్లు 1000కి;10 రోజుల టికెట్ అనుమతులు)ఉత్తర్వు ప్రకారం,వీబి సినిమా ప్రీమియర్ షో తెలంగాణలో సెప్టెంబర్ 24న, సినిమా విడుదలకు ఒక రోజు ముందు అనుమతించబడింది, టికెట్ ధర ..800 గా నిర్ణయించబడింది. ఆసక్తికరంగా, ఆంధ్రప్రదేశ్‌లో అనుమతించబడిన షో 25 సెప్టెంబర్ ఉదయం 1 గంటనుంచి మాత్రమే, అయితే టికెట్ ధర ఎక్కువగా 1000 గా ఉంది.మరియు వీబి సినిమా విడుదల తర్వాత మొదటి 10 రోజుల్లో (25 సెప్టెంబర్ నుండి 4 అక్టోబర్ వరకు) టికెట్ ధరలు పెంచడానికి కూడా అనుమతులు ఇచ్చారు. సింగిల్‌స్క్రీన్ టికెట్‌లను100 పెంచగా,మల్టిప్లెక్స్ టికెట్‌లను ..150 పెంచారు. దీని ఫలితంగా సింగిల్‌స్క్రీన్ మరియు మల్టిప్లెక్స్ టికెట్‌ల సగటు ధరలు వరుసగా ..277 మరియు445 అవుతాయి.బీవీ ప్రకటన తర్వాత,నుండి వచ్చిన అభిమానులు కొంత అసహనం వ్యక్తం చేశారు. ఒక ఫ్యాన్ శ్రీలో ఇది సరిగ్గా కాదు..గిబి కోసం వేరే,కోసం వేరే"అని వ్రాశారు. మరొకరు"రిలీజు రోజు 4షోలు ఉంటాయా లేకపోతాయా?" అని తెలుసుకోవాలని అడిగారు. మరొకరు"ధర పెంచడం వల్ల పిచ్చి జనాలు హ్యాపీ ఫీల్ అవుతున్నారు"అని కామెంట్ చేశారు.గురించి వీబి సినిమా ముంబైలో సెట్ అయిన గ్యాంగ్‌స్టర్ డ్రామా. దీన్ని సుజీత్



దర్శకత్వం వహించారు, దీజుజు దనయ్య మరియు కళ్యాణ్ దాసరి దీజుజు ఎంటర్టైన్మెంట్ బేనర్‌లో నిర్మించారు.సినిమాలో పవన్ కళ్యాణ్, ఎంరాన్ హాష్మి (తమిళంలో డెబ్యూ), ప్రియాంక మోహన్, అర్జున్ దాస్,ప్రకాష్ రాజ్ మరియు మరికొంత మంది నటిస్తున్నారు.పవన్ కళ్యాణ్ సినిమా ప్రధాన పాత్రలో,ఓజాస్ గంభీరం అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపిస్తారు.సినిమాకు థమన్ ఎస్ సంగీతం అందించారు.

# మహావతార్ నరసింహ ( నెట్ ఫ్లిక్స్) మూవీ రివ్యూ

**టాలీవుడ్,సెప్టెంబర్20:**సాధారణంగా యానిమేషన్ సినిమాలను ఎక్కువగా చిన్నపిల్లలకోసం మాత్రమే రూపొందిస్తారని ప్రజలలో ఒక అభిప్రాయం ఉంది. పెద్ద వయసున్న ప్రేక్షకులు, యువతలు ఈ సినిమాలకు పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చు అనేది ఎక్కువగా కనిపించే దృశ్యం. అయితే, ఇటీవల విడుదలైన "మహావతార్ నరసింహ సినిమా ఈ అభిప్రాయాన్ని పూర్తిగా మార్చే విధంగా నిలిచింది.హోంబలే ఫిలిమ్స్ సమర్పణలో వచ్చిన ఈ సినిమా, జులై 25వ తేదీన థియేటర్లలోకి వచ్చింది.. ప్రారంభంలో పెద్ద ప్రాచారం లేకపోయినా, సినిమా తన ప్రత్యేకత ,కథా నిర్మాణం వల్ల ప్రేక్షకుల మధ్య ప్రత్యేక గుర్తింపును పొందింది. సినిమా విడుదలకు ముందే భారీ ప్రచారం లేకపోవడం, అప్పట్లో కొంతమంది ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసింది. కానీ సినిమా విడుదల తర్వాత, మంచి రివ్యూస్, ప్రేక్షకులకు నచ్చడంతో,ఇది వద్ద సత్తా చాటింది.మరి ఈ సినిమా ఎలా ఉందో రివ్యూ లో తెలుసుకుందాం.కథ 40 కోట్లతో నిర్మితమై 300 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. కశ్యప మహర్షి దంపతులు అసురసంధ్య వేళలో కలుసుకోవడం వలన,హిరణ్యాక్షుడు- హిరణ్య కశిపులు అసురులుగా జన్మిస్తారు. ఇద్దరు అన్నదమ్ములు కూడా లోక కంటకులుగా మారతారు. వారి కారణంగా సాధుజనుల మొదలు దేవతలవరకూ ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే హిరణ్యాక్షుడు భూమిని పాతాళ లోకానికి తీసుకుని వెళతాడు.దాంతో భూదేవినిరక్షించడం కోసం శ్రీమన్నారాయణుడు వరాహావతారాన్ని ధరిస్తాడు. పాతాళలోకం నుంచి భూమిని పైకి తీసుకువస్తూ అందుకు అడ్డుపడిన హిరాణ్యాక్షుడిని సంహరిస్తాడు.సోదరుడి మరణం హిరణ్య కశిపుడిని కలిచివేస్తుంది. తన సోదరుడి మరణానికి కారకుడైన విష్ణుమూర్తిని సంహరించాలని నిర్ణయించుకుంటాడు. బ్రహ్మ దేవుడి గురించి హిరణ్య కశిపుడు కఠోర తపస్సు చేస్తాడు. తనకి మానవుల వలనగానీ మృగాల వలనగానీ పగలు- రాత్రి, ఇంటా బయటా.నింగి-నేలపై కథనం ఎలాంటి ఆయుధాల వలన మరణం సంభవించకుండా ఉండేలా వరాన్ని ప్రసాదించమని కోరతాడు.అందుకు బ్రహ్మదేవుడు అంగీకరిస్తాడు. హిరణ్య కశిపుడు తన రాజ్యంలో ఎక్కడా హరి నామస్మరణ జరగకుండా శాసనాలు చేస్తాడు.అయితే అతని ద్వారా లీలావతికి జన్మించిన ప్రహ్లాదుడు,హరి నామస్మరణ చేయకుండా ఉండలేని స్థితికి చేరుకుంటాడు. తాను తల్లి గర్భంలో ఉండగా, నారద మహర్షి చేసిన హరి కథామృతమే అందుకు కారణం. ఎంతగా హెచ్చరించినా ప్రహ్లాదుడు హరి నామస్మరణ మానకపోవడంతో,అతనిని అంతం చేయాలని హిరణ్యకశిపుడు తన అనుచరులను ఆదేశించడంతో ఈ కథ పాకాన పడుతుంది.శ్రీమహా విష్ణువు ధరించిన దశావతారాలలో ప్రతి అవతారం వెనుక లోక కళ్యాణమే పరమార్థంగా కనిపిస్తుంది.అలాగే ప్రతి అవతారం ధరించడానికి ముందు




స్వామి ఇంద్రాది దేవతలతో కలిసి ఒక వ్యూహ రచన చేయడం కనిపిస్తుంది. కానీ అలాంటి ఒక వ్యూహ రచన చేయకుండా, తన భక్తుడిని రక్షించడం కోసం అప్పటికప్పుడు స్వామివారు ధరించిన అవతారమే నృసింహ అవతారం.ఒక భక్తుడి కోసం ఒక అవతారాన్నే ధరించవలసి రావడం అనేది ఇక్కడ ప్రత్యేకం.నిజానికి ఇది చాలా విస్తృతమైన పరిధిని కలిగిన కథాంశం. కానీ దానిని ఒక సినిమాకి తగిన విధంగా మలిచి,యానిమేషన్ ద్వారా బహుళ భాషలలో అందుబాటులోకి తీసుకుని రావడానికి చేసిన ప్రయత్నం అభినందనీయమేనని చెప్పాలి. పురాణ సంబంధమైన అంశాలకు ప్రాధాన్యతను ఇస్తూనే, ఈ తరం ప్రేక్షకులకు అర్థమయ్యే సరళమైన మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.విశ్లేషణఅలాగే పురాణ సంబంధమైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకుని వెళ్లవలసి ఉంటుంది.ఈ విషయంలో ఈ సినిమా టీమ్ సక్సెస్ అయిందనే చెప్పాలి.అటు దేవలోకం ఇటు అసురుల రాజ్యం ప్రహ్లాదుడి బాల్యం ఒకదాని తరువాత ఒకటిగా అతనికి శిక్షలను అమలుపరిచే విధానం తాలూకు దృశ్యాలను అద్భుతంగా ఆవిష్కరించారు. హిరణ్యకశిపుడి అంతఃపురం ఆయన సభా భవనాన్ని డిజైన్ చేసిన విధానం గొప్పగా అనిపిస్తుంది. హిరాణ్యాక్షుడు వరాహస్వామి పోరాటానికి సంబంధించిన సన్నివేశం,అలాగే హిరణ్య కశిపుడు - నృసింహ స్వామికి సంబంధించిన పోరాట దృశ్యాలు ఈ సినిమాకి హైలైట్ గా నిలిచాయని చెప్పాలి.చివరి24 నిమిషాలు మరింత కీలకంగా నిలుస్తాయి.ఈ సినిమా యానిమేషన్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ మెచ్చుకోకుండా ఉండలేం.అందరూ కూడా పురాణ సంబంధమైన అంశాలపై పూర్తి అవగాహనతో పనిచేయడం కనిపిస్తుంది.ఒక పురాణ సంబంధమైన విషయానికి యానిమేషన్ లో ఎలాంటి ఒక దృశ్య రూపాన్ని ఇవ్వాలనే విషయంపై జరిగిన కసరత్తుకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. తప్పకుండా ఈ దృశ్యాలు పిల్లలను మరో లోకంలోకి తీసుకుని వెళతాయి.

# ఆస్కార్ బరిలో జాన్వీ కపూర్ సినిమా

**బాలీవుడ్, సెప్టెంబర్ 20:**జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్,విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా హోమ్ బౌండ్ ఇప్పటికే విడుదలకు ముందే ప్రేక్షకుల,సినీ విమర్శకుల దృష్టిని ఆకర్షించింది.నీరజ్ ఘైవాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం,కథా నిర్మాణం,నటనా ప్రతిభ,విజువల్‌ఎఫెక్ట్స్ పరంగా ప్రత్యేక గుర్తింపు పొందింది.సినిమా సృజనాత్మకత, సానుకూల సందేశం,సమకాలీన సమస్యలపై ప్రతిబింబం చూపడం వల్ల ఇది పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో ప్రదర్శనకు ఎంపిక అయింది.పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్ లో స్క్రీనింగ్ చేయబడింది.అయితే ఈసినిమా ఆస్కార్ 2026 నామినేషన్స్‌కోసం అఫిషియల్ ఎంట్రీపొందింది. 98వ అకాడమీ అవార్డ్స్-2026 కోసం భారత్ తరఫున హోమ్ బౌండ్ మూవీ అధికారిక ఎంట్రీ సాధించింది.దిబెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ విభాగంలో ఈ సినిమా పోటీ పడనుంది.ఈ విషయాన్ని సెలక్షన్ కమిటీచైర్‌పర్సన్ ఎన్.చంద్ర వెల్లడించారు.ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ భారతీయ చిత్రపరిశ్రమ నుంచి ఈఏడాదిఆస్కార్ ఎంట్రీకి మొత్తం24 సినిమాలు పోటీ పడ్డాయని, అవన్నీ మనసులను తాకే సినిమాలేనని తెలిపారు.వాటిల్లో హోమ్‌బౌండ్ చిత్రాన్ని




ఎంపిక చేసినట్లు చెప్పారు.హోమ్‌బౌండ్ చిత్రాన్ని ధర్మప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్,అదార్ పూనావాలా,అపూర్వ మెహతా,సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు.భారత్ తరఫున 2026 ఆస్కార్స్ కోసం అఫిషియల్ ఎంట్రీ పొందడంపై మేకర్స్ స్పందించారు.

# సుకుమార్‌రామ్ చరణ్ మళ్ళీ సినిమా మ్యాజిక్




**టాలీవుడ్,సెప్టెంబర్20:**ప్రతిభావంతుడు దర్శకుడు సుకుమార్, సూపర్ హిట్ సినిమాలు తెరకెక్కించడమే కాకుండా తన బ్యానర్ సుకుమార్ రైటింగ్స్‌ద్వారా సినిమాలు నిర్మాతగా కూడా విజయవంతంగా నిర్మిస్తున్నారు.దాదాపు పదేళ్ల ప్రయాణంలో కుమారి 21ఎఫ్, ఉప్పెన, విరూపాక్ష,18 పేజెస్,గాంధీ తాత చెట్టు వంటి సినిమాలను సక్సెస్‌గా అందించారు.రాబోయే రెండు సంవత్సరాల్లో, సుకుమార్ తన బ్యానర్ ద్వారా ఆరు కొత్త సినిమాలను విడుదల చేయనున్నారు.ఇందులో ప్రత్యేక ఆకర్షణగా పెద్ది సినిమా ఉంది,ఇది గ్రామ నేపథ్యంలో క్రీడలపై ఆధారపడిన డ్రామా.ఈ చిత్రంలో రామ్ చరణ్ హీరోగా,జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించనున్నారు.బుచ్చిబాబు సానా దర్శకుడు, ఏ.ఆర్. రెహమాన్ సంగీత దర్శకుడు.పెద్ది"-రామ్ చరణ్, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో గ్రామ క్రీడల డ్రామా గ్రామీణ వాతావరణం,క్రీడల నేపథ్యంలోని భావోద్వేగాలపై ఈ కథ నిర్మాణం కావడం వల్ల ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేంద్ర శర్మ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.వృద్ధి సినిమాస్ నిర్మాణం,మైత్రి మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంటేషన్‌లో సినిమా రూపొందుతోంది. పెద్ది 2026 మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.పెద్ది తర్వాత,సుకుమార్‌రామ్ చరణ్ కలయికలో మరో సినిమా రాబోతోంది.ఈ సినిమాలో సుకుమార్ డైరెక్టర్‌గా మాత్రమే కాక,నిర్మాతగా కూడా వ్యవహరిస్తారు. ప్రస్తుతానికి స్క్రిప్ట్ మరియు ప్రీవిజువలైజేషన్ స్టేజ్‌లో సినిమా ఉంది.అదేవిధంగా, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ నుంచి మరెన్నో సినిమాలు రాబోవడానికి సిద్ధంగా ఉన్నాయి.అభిమానులు ఈ కలయిక నుండి మళ్లీ థియేటర్లలో మాజిక్ రాబడని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఒమన్ పై భారత్ గెలుపు




**దుబాయ్,సెప్టెంబర్20:** టీమ్‌ఇండియా ఆసియా కప్ 2025లో గ్రూప్‌ఏలో అద్భుతంగా ప్రదర్శిస్తోంది.వరుసగా మూడు విజయాలు నమోదు చేసి "హ్యాట్రిక్" విజయంతో సూపర్4కు దూసుకొచ్చింది.ఈ విజయాల వెనుక మేనేజర్‌మెంట్, ప్లేయర్లు, ఆట శైలి ఇలా అనేక అంశాలు ఉన్నా, ముఖ్యంగా ఒమన్‌తో లీగ్‌మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో గెలవడం'దాని ముగింపు మూల ఒక మైలురాయి లాంటిదయ్యింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది.సంజూ శాంసన్(45బంతుల్లో 3 ఫోర్లు,3 సిక్స్‌లతో 56)హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(13బంతుల్లో 3 ఫోర్లు,సిక్స్‌తో 26), తిలక్ వర్మ(18బంతుల్లో ఫోర్,2 సిక్స్‌లతో 29) దూకుడుగా ఆడారు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్(2/23), జితేన్(2/33), అమీర్ కలీమ్(2/31) రెండేసి వికెట్లు తీసారు.అనంతరం ఒమన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 167 పరుగులు చేసి ఓటమిపాలైంది.ఈ మ్యాచ్‌ను టీమిండియా పూర్తిగా సన్నాహకంగా ఉపయోగించుకుంది.ఒమన్ బ్యాటర్లలో అమీర్ కలీమ్(46 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 64), హమ్మద్ మిర్జా(33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించగా.. కెప్టెన్ జతిందర్ సింగ్(33 బంతుల్లో 5 ఫోర్లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా,కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్ తలో వికెట్ తీసారు.ఈ మ్యాచ్‌ను టీమిండియా పూర్తిగా సన్నాహకంగా ఉపయోగించుకుంది. అందరికి బ్యాటింగ్ ఇవ్వడంతో పాటు బౌలింగ్ ఇచ్చింది.ఈ మ్యాచ్‌లో ఒమన్ ఓడినా..తమ స్థాయికి మించిన ప్రదర్శన కనబర్చింది. బౌలింగ్‌లో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంతో పాటు బ్యాటింగ్‌లో భారత బౌలర్లను చెడుగుడు ఆడింది. కీలక భాగస్వామ్యాలతో భారత్‌ను ఓడించే దిశగా సాగింది. కానీ చివర్లో భారత బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో ఘోర పరాభావం తప్పింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలు అందుకున్న భారత్.. ఈ మ్యాచ్‌లో మాత్రం కాస్త కష్టంగానే విజయాన్నందుకుంది.అర్ష్‌దీప్ సింగ్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా వంద వికెట్లు సాధించిన బౌలర్ల జాబితాలో చేరాడు. కేవలం 64 మ్యాచ్‌ల్లోనే ఈ మైలురాయిని చేరుకుని తన ప్రతిభను నిరూపించాడు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఘనత సాధించిన మూడో బౌలర్‌గా నిలిచాడు.ఈ జాబితాలో అగ్రస్థానం ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ పేరిట ఉంది. కేవలం 53 మ్యాచ్‌ల్లోనే వంద వికెట్లు పూర్తి చేశాడు. అతని తర్వాత శ్రీలంక బౌలర్ వానిందు హసరంగా 63 మ్యాచ్‌ల్లో ఈ ఘనతను సాధించాడు. అర్ష్‌దీప్ 64 మ్యాచ్‌ల్లో మూడో స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్ టీమిండియాకు ప్రత్యేకం. ఇది భారత జట్టు ఆడిన 250వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్.

# 21 సెప్టెంబర్ సూర్య గ్రహణం



21 సెప్టెంబర్ న ఈ సంవత్సరానికి చివరి మరియు రెండవ సూర్య గ్రహణం ఏర్పడుతుంది సూర్య గ్రహణ సమయంలో చేయవలసినవి:హిందూ ధర్మం ప్రకారం, గ్రహణం సమయంలో వాతావరణంలో ప్రతికూల శక్తులు పెరుగుతాయని విశ్వసిస్తారు.ఆ ప్రభావం నుండి రక్షించుకోవడానికి, ఆహార పదార్థాల్లో తులసి ఆకులు వేసుకోవాలి.గ్రహణం మొదలు కావడానికి ముందూ, ముగిసిన తరువాతా స్నానం చేయడం శుభకరం.సూర్య గ్రహణం సమయంలో బయటకు వెళ్లడం నివారించాలి.మంత్రజపం చేయడం,భగవంతుని ధ్యానించడం ఉత్తమం.సూర్యగ్రహణ సమయంలో చేయకూడనివి:గ్రహణం సమయంలో సూర్యుడిని నేరుగా కన్నులతో చూడకూడదు,ఇది కళ్లకు హానికరం.ఈ సమయంలో ఆహారం వండకూడదు, తినకూడదు.గ్రహణ సమయంలో పూజలు, హోమాలు చేయరాదు, దేవుడి విగ్రహాలను తాకరాదు.శుభకార్యాలు చేయకూడదు.గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు:గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయంలో ఆహారం తినకూడదు, నిద్రపోవకూడదు.చాకూ, కత్తెర, సూది వంటి నుక్కు వస్తువులు వాడకూడదు.డిస్క్లైమర్:ఈ వ్యాసంలో ఇచ్చిన సమాచారం పూర్తిగా సత్యం అని మేము చెప్పలేం. వాటిని అనుసరించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోవాలి.

# బీసీసీఐ అధ్యక్ష పదవి నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన క్రికెట్ బోర్డు అయిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో ఈ నెల చివర్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. బోర్డు వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజీఎం) ఈనెల 28నముంబైలో నిర్వహించనుండగా, ఈసారి అధ్యక్ష పదవికి పోటీ మరింత ఉత్కంఠగా మారింది. ఎందుకంటే పలువురు మాజీ స్టార్ క్రికెటర్ల పేర్లు బరిలో వినిపిస్తున్నాయి.నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచే ప్రారంభం కానుంది,ఎన్నికల అధికారి ఏ.కె. జోటి సెప్టెంబర్ 19న విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం,నలుగురు ప్రముఖ క్రికెటర్లు ఈ పదవికి పోటీకి అర్హత సాధించారు. ఇందులో మాజీ బీసీసీఐ అధ్యక్షుడు,బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి సౌరవ్ గంగూలీ పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.సౌరాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి జయదేవ్ షా అలాగే పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ తరఫున స్పిన్ దిగ్గజం హర్భజన్ సింగ్ కూడా బరిలో నిలిచారు. వీరితో పాటు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి రఘురామ్ భట్, సౌరాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి జయదేవ్ షా కూడా పోటీకి దిగుతున్నారు. దీంతో ఈసారి కూడా ఓ క్రికెటరే బోర్డు పగ్గాలు చేపట్టాలనే వాదనకు బలం చేకూరినట్లయింది.ఈ క్రమంలోనే భారత మాజీ వికెట్ కీపర్, బరోడా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్ మోరే పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది.ఓటర్ల జాబితాలో రాష్ట్ర ప్రతినిధిగా ఆయన పేరు లేనప్పటికీ, ప్రత్యేక నిబంధనల ప్రకారం ఆయన నామినేషన్ వేసే అవకాశం ఉందని సమాచారం.గతంలో జాతీయ సెలెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో



పాటు,ముంబై ఇండియన్స్ జట్టుతో,ప్రస్తుతం డబ్ల్యూపీఎల్‌లో ఆ జట్టు మహిళల విభాగానికి జనరల్ మేనేజర్‌గా కూడా మోరే సేవలు అందిస్తున్నారు.మరోవైపు,అధ్యక్ష పదవి రేసులో సచిన్ టెండూల్కర్ పేరుకూడా వినిపించినప్పటికీ,అనధికారిక సమావేశం జరగనున్నట్లు తెలుస్తోంది తనకు ఆసక్తిలేదని చెబుతూ ఆయన తిరస్కరించారు.ఈ ఎన్నికపై చర్చించేందుకు శనివారం ఢిల్లీలో ఒక అనధికారిక సమావేశం జరగనున్నట్లు తెలుస్తోంది.షెడ్యూల్ ప్రకారం ఈ రోజు నుంచి నామినేషన్లు స్వీకరించి, 23న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.సెప్టెంబర్ 28న జరిగే ఏజీఎంలో ఓటింగ్ నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇదే సమావేశంలో కొత్తజాతీయ సెలక్టర్ల కమిటీని కూడా ఖరారు చేయనున్నారు.